


# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం జనవరి 12, 2024 | 8 పేజీలు


## వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 217 జయంతి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆయన పాల్గొని, ఓబన్న చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తరువాయి..3లో



## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



6 లో

## ప్రాథమిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

### ❄ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రాథమిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్తో కలిసి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల అభివృద్ధి ప్రణాళిక, జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని, గ్రామపంచాయతీ, మండల, జిల్లా స్థాయిలలో ప్రణాళిక రూపొందించే సమయంలో అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆయా స్థాయిలలో అవసరాలను గుర్తించి తదనగుణంగా నిధులను కేటాయిస్తూ ప్రణాళికల రూపకల్పన చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, పాఠశాలలు, అంగన్వాడీలలో ప్రాథమిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అడవి బిడ్డల అభివృద్ధి కోసం జీవితాన్ని దారపోసిన హైమన్ డార్ఫ్ దంపతులు

- జిల్లాలో సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్, రోడ్డు భవనాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

6 లో



# ఊరెళ్తున్నారా.. జరభద్రం !

- పండగల్లో దొంగలు పంజా విసిరే చాన్స్
- సంక్రాంతి సెలవుల్లో ఊర్లకు వెళ్లే వాళ్లు జాగ్రత్త
- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- నేరడిగొండ ఎస్ఐ సాయన్న





**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 11 సూర్య మేజర్ న్యూస్,**

సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు వెళ్లే.. ఆయా కాలనీ, అపార్ట్మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కొన్ని సూచనలు జారీ చేశారు. సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్లలో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని నేరడిగొండ ఎస్సై సాయన్న సూచించారు. విలువైన వస్తువులు బ్యాంక్ లాకర్ లో కానీ, లాకర్లు లేని వారు వాటిని తమ బంధువుల ఇళ్లలో భద్రపర చుకోవాలని సూచించారు. కొందరు తమ వెంట బ్యాగుల్లో బంగారు ఆభరణాలతో బస్సుల్లో ప్రయాణం చేస్తున్న సమయంలో కూడా దొంగతనాలు జరిగే అవకాశం సంఘటనలు ఉన్న నేపథ్యంలో ఎప్పటికి పుడు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఊరుకెళ్లే ముందు కిటికీ, తలుపులుతాళాలు సరిగా ! వేసారో లేదో ఒకటికి రెండుసార్లు .. పరిశీలించుకుంటే మంచిది అన్నారు.

**- ఆర్థిక స్థోమత ఉన్న వారు అలారం, సెంట్రల్ లాకింగ్, సీసీ కెమెరాలు అమ ర్చుకుంటే మంచిది.**

ఎలక్ట్రిషన్, ప్లంబర్, కార్పెంటర్, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట ఇళ్ల వద్దకు వచ్చే కొత్త వ్యక్తులను అనుమతించకూడదని సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేస్తే దొంగతనాలు జరగకుండా ఆయా ఏరియా లో పెట్రోలింగ్ చేపట్టి నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రధానంగా ఊరికి వెళ్తున్న విషయాన్ని ప్రచారం చేసు కోకుండా ఉండడంతో పాటు పోలీసులు తెలిపిన సూచనలు, సలహాలను పాటిస్తే మంచిదని అన్నారు.అలాగే వాహనాల్లో కానీ బైక్ లపై ప్రయాణం చేస్తున్నవారు, నెమ్మదిగా వెళ్తూ తప్పకుండా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు, గ్రామాల్లో కానీ కాలనీల్లో కానీ అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు పొందిన చిన్నారికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**కడెం,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్,**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ వాస్తవ్యులు అయినటువంటి మేకార్తి విద్యాసాగర్-కళ్యాణి దంపతుల కుమార్తె మేకార్తి నీహిరా కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పొందినందుకు గాను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర రెడ్డి ప్రత్యేకముగా అభినందించారు.ఇటీవల భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నాట్యం గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ ప్రోగ్రాంలో నృత్యమల అకాడమీ తరుపున అంజలి వద్ద శిక్షణ పొందిన నిహిర పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం పొందారు.రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు రావాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు.

## కేరళ మోడల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కడెం,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్,**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని కేరళ మోడల్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని అందమైన రంగురంగుల ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు రానున్న రిపబ్లిక్ డే రోజు బహుమతులను అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినీత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిన్నీ, రమాదేవి,జ్యోతి,అలెక్య,ప్రసన్న,శ్రీవాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు, ప్రమోషన్ల ఉత్తర్వులు అందజేసిన ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న 342 మంది ఉద్యోగులకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ప్రమోషన్ల ఉత్తర్వులు జారీ చేశారు.కార్యాలయంలో పనిచేస్తున్న వరప్రసాద్, లక్ష్మి, ఎస్ ఎల్ పి టైం బాండ్ ప్రమోషన్లను, జనరల్ మేనేజర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో 342 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని వారికి సంబంధిత గనుల విభాగాలకు ఉత్తర్వులు అందజేశామని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో టైం బాండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని అలాగే వీరికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పదోన్నతులు పొందిన ఉద్యోగి ఉద్యోగినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రఘు కుమార్, డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, డీజీఎం ఐ ఈ డి చిరంజీవులు, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, డి వై పి ఎం లు రాజేశ్వరరావు, రాజేష్, దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# అమానవ అక్రమ రవాణా అరికట్టాలి

### హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు యన్ టి రమణ

**ఆదిలాబాద్ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్**

మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద సవాలుగా మారిందని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యన్ టి రమణ అన్నారు.నేరడిగొండ మండల కేంద్రం లో గల హెచ్ ఆర్ ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన 12వ ప్రపంచ అక్రమ రవాణా నిరోధన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడారు మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు. నిరక్ష్యరాస్యత కూడా అక్రమ రవాణాకు కారణమని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల అక్రమ రవాణా, మిస్సింగ్ కేసులు పెరగటం ఆందోళన కలిగి స్తోందని చెప్పారు. అరికట్టేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల



సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డా. అమృత్ కుమార్ మాట్లాడుతూ అక్రమ రవాణాను నిరోధించేందుకు విద్యార్థి దశలోనే,అవగాహన పెంచుకోవాలని సూచించారు.అందుకు తగిన జ్ఞానమును చట్టాలపై కనీస అవగాహన కల్గి ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో పలువురు స్థానికులు, పాల్గొన్నారు.

సూర్య



## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



**ఇచ్చోడ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్**

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య అన్నారు ఆపరేషన్ స్మైల్ 10 కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసిడిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక మేకల బజార్లో నివాసముంటున్న 10 కుటుంబాలను గుర్తించి వారి పిల్లలు బిక్షటన చేస్తున్న బడీడు పిల్లలను వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని



అంగన్వాడి తోపాటు మండల పరిషత్ పాఠశాలలో సుమారుగా ఎనిమిది మంది బాల బాలికలను చేర్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమారాణి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్,లేబర్ డిపార్ట్మెంట్ మమత, ఆపరేషన్ స్మైల్ డివిజన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ ,సుదర్శన్, సుగుణ, అలీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ రవికాంత్, రాకేష్ ,అంగన్వాడీ టీచర్లు స్వప్న, కళావతి తదితరులు పాల్గొన్నారు.

### టి పి యు ఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ.

**నేరడిగొండ ,జనవరి 11 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని లకంపూర్ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, గురువారం టి పి యు ఎస్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ లను మండల అధ్యక్షుడు ఉత్తమ్ రావు ,ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ రాములు, తుక్డోజి,విజయ కుమారి ,కమల,ముకుంద్ రావు, శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.



## వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం స్వతంత్ర్య సమరయోధులు, మహనీయుల జయంతి,వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తున్నది అన్నారు. ఓబన్న జయంతి సందర్భంగా ప్రజలందరి శు భాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని, మహనీయుని చరిత్ర నేటి యువత కు ఆదర్శ ప్రాయమని అన్నారు. ఒడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాసన సభ్యులు మాట్లాడుతూ, సమాజ హితం కోసం పోరాడిన ఓబన్న పోరాటం మరువలేనిదని అన్నారు. ఒడ్డెర కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వ కర్మ పథకంలో రుణాల మంజూరుకు కులవృత్తులు చేసేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణంలో సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, బిసి సంక్షేమ అధికారి రాజలింగు, మైనారిటీ సంక్షేమ అధికారి రాథోడ్ రమేష్, వివిధ కుల సంఘాల నాయకులూ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొంపముంచిన దళితబంధు

**-లిస్టులో పేరు కోసం రూ. లక్ష వసూలు**

**-బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో బయట పడుతున్న బాధితులు**

**-తమ డబ్బులు ఇవ్వాలంటూ గులాబీ లీడర్ల చుట్టూ ప్రదక్షిణలు**

**-చేతులెత్తేస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

**ఆదిలాబాద్ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం అనేది దళితుల సాధికారత కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన విషయం అందరికి తెలిసినదే. అయితే అర్హులైన దళితులకు ఈ పథకంలో భాగంగా కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామంటూ బీఆర్ఎస్ పాలకులు చెప్పారు. కెసిఆర్ ఇచ్చే దళిత బందుతో దళితులు సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందంటూ కొంత మంది భజన పరులు కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకాలు చేశారు.పరిశ్రమలను ఏర్పాటు వేసుకొని వ్యాపారం చేసుకునే విధంగా దళితులకు ఈ పైసలు ఉపయోగపడతాయని డబ్బా కొట్టుకున్నారు. అయితే వివరాలు ఇలా ఉన్నాయి...ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో మొదట విడత బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు దళిత బంధు ఇవ్వడంతో కొంత మేలు జరిగినా రెండో విడత దళిత బంధు ప్రకటన చేసిన మరుసటి రోజు నుండి మండ లానికి వందమందికి దళిత బంధు ఇస్తామంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జోరుగా ప్రచారం చేసిన విషయం నియోజకవర్గ ప్రజలకు జగమెరిగిన సత్యమే.అందుకు దళిత బంధు లిస్టు రెడీ చేస్తున్నాము మీకు దళిత బంధు కావాలి అంటే మాకు ముందుగానే లక్ష రూపాయలు కట్టాలి అంటూ అమాయక దళితుల వద్ద లక్ష రూపాయలు వసూలు చేసిన ఆరోపణలు గట్టిగానే ఉన్నాయి.అయితే గత నెల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక దళితబంధు రాదు అని తెలుసుకున్న దళిత బాధితులు తమ డబ్బులు తమకు ఇవ్వండి అంటూ బిఆర్ఎస్ నాయకుల చుట్టూ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు గుసగు సలు వినిపిస్తున్నాయి.అయితే మీరు ఇచ్చిన డబ్బులు మేము ఎప్పుడో ఖర్చు పెట్టుకున్నాము ఇప్పుడు మా కాడ ఒక్క రూపాయి కూడా లేదంటూ బీఆర్ఎస్ నాయకులు చేతులెత్తి స్తున్నట్లు బాధితులు వాపోతున్నారు.దళితబంధు రాక పోవడం పక్కనపెట్టి కట్టిన లక్ష రూపాయలు కూడా రాకుండా పోతున్నాయి ఇదేమిటి అంటూ బాధితులు లబో దిబో అంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేకు విషయం తెలియజేస్తే ఏమైనా న్యాయం జరుగుతుందా అంటూ దళిత బాధితులు చర్చించుకోవడం నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

**తలమడుగు,జనవరి 11 సూర్య మేజర్ న్యూస్.**

తలమడుగు మండలంలోని కజ్జర్ల ప్రాథమిక పాఠశాలలో పిల్లలు ఉపాధ్యాయులు పాఠశాలలో అంగరంగ వైభవంగా మకర సంక్రాంతి పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు రంగురంగుల కలర్లతో అందమైన ముగ్గులను వేసి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు ముందస్తుగానే తెలుపుకున్నారు. భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను పండుగలను భారతీయులంతా పాటించాలని ప్రతి ఒక్కరు పండుగలలో ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులు పతంగులను గాల్లోకి ఎగరేసి పండుగ వేడుకలను ముందుగానే కనువిందు పరచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత,రాజు,నాగేష్,చిన్నయ్య సంతోషి విద్యార్థులు పాల్గొన్నారు.






## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## - కౌలు రైతుల భద్రత చట్టాన్ని రూపొందించాలి.సిపిఎం డిమాండ్



**అదిలాబాద్ ,జనవరి11,సూర్య మేజర్ న్యూస్**

భీంపూర్ మండలం పిప్పల్ కోటి గ్రామానికి చెందిన కౌలు రైతు ఎడిపెల్లి రమేష్ 50సం.రాలు పత్తి పంట దిగుబడీరాకపోవడంతో అప్పులు తీర్చలేను అన్న బాధతో పురుగుల మందు తాగి ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు . మృతుడి కుటుంబాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి ,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ ,జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న లు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,మృతుడికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు. 12 ఎకరాలను కౌలుకు తీసుకున్న రైతు 8 లక్షలు ప్రైవేటు అప్పులు చేశాడు. 12 ఎకరాల్లో కేవలం ఎకరాకు 5 క్వింటాల్లు మాత్రమే పత్తి దిగుబడి వచ్చింది . పత్తికి గిట్టు బాటుధరలేకపోవడం,పెట్టుబడికి అధిక ఖర్చులు చేయడంతో అప్పులు తీర్చలేనేమో నన్న బాధతో రైతు ఆత్మ హత్య చేసుకున్నాడు అన్నారు .కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంభం రోడ్డున పడింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ,3 ఎకరాల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు .స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చెయ్యాలి శాస్త్రీయ పద్ధతిలో పంటలకు గిట్టుబాటు ధరలను నిర్ణయించాలి. కౌలు రైతుల భద్రతకు చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేసారు.

## గురుబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రోల్ మమడ గ్రామ పరిధిలో ఉన్న శ్రీ గురు బాబా ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగా,దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన వెంట ఎంపీపీ సజన్ రాథోడ్ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు ప్రతాప్ నాయక్, అజబ్ సింగ్ కారోబారి,సాబ్లే నానక్ సింగ్,ప్రతాప్ సింగ్, సరిచంద్,గులాబ్ సింగ్ సర్పంచ్ గీత కరణ్ సింగ్, వివిధ గ్రామాల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు

- రోడ్డు పక్కన మట్టికి బదులుగా బండ రాళ్లు
- ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణ లోపం
- పట్టించుకోని సంబంధిత అధికారులు



**ఇంద్రవెల్లి జనవరి11 సూర్య మేజర్ న్యూస్ :**

కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో హర్కాపూర్ ఎక్స్ రోడ్ నుండి మచ్చపూర్ గ్రామం వరకూ జరుగుతున్న రోడ్డు పనులను గుత్తదారులు ఇష్టానూసారంగా నాసిరకంగా నిర్మాణ పనులు చేపడుతున్నారన్నా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇంజనీరింగ్



విభాగం పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్ నాసిరకమైన పనులు చేపడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టించుకునేవారు లేకపోవడంతో కాంట్రాక్టర్ ఆడిందే ఆటగా సాగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. నాసిరకమైన మట్టిని వాడుతుండడం వల్ల రోడ్డు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు వేసిన తర్వాత పక్కన నాణ్యమైన మట్టితో నింపావాల్సిఉంటే రోడ్ వేయకముందే బండ రాళ్లతో నింపుతున్నారని స్థానిక ప్రజలు వా పోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా ఎక్కడ దొరుకుతే అక్కడినుంచి మట్టిని తీసుకొచ్చి నింపుతున్నారు. ఇలాంటి దుస్థితి ఇప్పుడే ఉంటే భవిష్యత్తులో రోడ్డు పరిస్థితి ఏమిటని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యతలేని నాసిరకం పనులను సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుడంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనాలను ఎక్కడ పాటించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలన్ని ప్రజలు కోరుతున్నారు.

# సంస్కార్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**సోన్, జనవరి 11 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ లోని నటరాజ్ నగర్‌లో గల సంస్కార్ బచ్పన్ పాఠశాలలో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ప్రిన్సిపల్ రచన, ఉపాధ్యాయులు, విద్యార్థులపై భోగి పండ్లను వేశారు. విద్యార్థులు రంగురంగుల దుస్తుల్లో ఆకర్షనీయంగా పండగ వాతావరణంలో కనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అయ్యన్న గారి శ్రీధర్ మాట్లాడుతూ






విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ అయ్యన్న రచన విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులు వేసిన విద్యార్థులను అభినందించారు. సంక్రాంతి సెలవులలో విద్యార్థులు పతంగి లను ఎగరవేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ సింగరేణి అందరికీ ప్రేరణ కలిగేలా సమస్త సాధిస్తున్న బహుముఖ ప్రగతి కీ సంక్షేమానికి సామాజిక సేవకు ప్రతీకగా ఈ నూతన క్యాలెండర్ రూపొందించబడిందన్నారు.ఈ క్యాలెండర్ ప్రతి ఉద్యోగులు నూతన ఆనందాన్ని నింపుతుందని ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది కూడా ఏరియాకు కేటాయించిన బొగ్గు లక్ష్యాలను రక్షణతో సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రఘు కుమార్, డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, డీజీఎం ఐ ఈ డి చిరంజీవులు, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, డి వై పి ఎం లు రాజేశ్వరరావు, రాజేష్, దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.



# జెడ్పీఎస్ఎస్‌లో ముగ్గుల పోటీలు

**బెజ్జూర్,జనవరి,11 సూర్య మేజర్ న్యూస్ :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక ఎంపిటిసి పర్వీన్ సుల్తానా జావిద్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొనగా ప్రతి ఒక్కరికి కాన్సోలేషన్ బహుమతులతో పాటు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు పూసాల అక్షిత,ఆదే మానస,నికాడి శ్రీజకు ఎంపీటీసీ పర్వీనా సుల్తానా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనాథ్,రవికుమార్,శ్రీనివాస్,జమీల్,యాకూబ్,ఆశజ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ను బాధితుడికి అందజేత

**ఇంద్రవెల్లి, జనవరి,11 సూర్య మేజర్ న్యూస్ :**



ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన సూర్యావంశీ ఆశిష్ పది రోజుల క్రితం తన ఫోన్ ను పోగొట్టుకోగా గురువారం ఇంద్రవెల్లి ఎస్సై డి సునీల్ సిఈఐఆర్ ద్వారా కనుగొని బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న, చోరికి గురైన ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఈఐ ఆర్ ద్వారా ఫోన్ కనుగొని రికవరీ చేయడం జరుగుతుందన్నారు.

# దంత వైద్యశాలను సందర్శించిన వికాస్ పాఠశాల విద్యార్థులు

**భైంసా,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని వికాస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం భైంసా పట్టణంలోని దారక్ దంత వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి దంత వైద్యులు ప్రవీణ్ దారక్ విద్యార్థులకు దంతాల సంరక్షణ ,దంత



క్షయం,చిగుళ్ళలో రక్తస్రావం, చిగురువాపు వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించి,ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ చారి మాట్లాడుతూ ప్రత్యక్ష బోధన పద్ధతుల వల్ల విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీనా,సైన్స్ ఉపాధ్యాయులు మధుకర్,పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేడియంట్ హై స్కూల్ వార్షిక క్రీడోత్సవాలు

**నస్పూర్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**



రేడియంట్ హై స్కూల్ వార్షిక క్రీడోత్సవాలు గురువారం నాగార్జున కాలనీలోని సింగరేణి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి రేడియంట్ హైస్కూల్ జెండాను, జ్యోతి ప్రజ్వలన చేసి,



మంచిర్యాల్ ట్రాఫిక్ సిఐ నరేష్ జవాన్ జెండాను, నస్పూర్ ఎస్సై రవికుమార్ జవాన్ జెండాను ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజిని మాట్లాడుతూ కీర్తిశేషులు స్కూల్



వ్యవస్థాపకుడు చెన్నూరి రవీందర్ ఆశీస్సులతో , ఆశయాల సాధనకు వార్షిక క్రీడోత్సవ సంబరాలు పాఠశాల కరస్పాండెంట్లు చెన్నూరి అఖిల, చెన్నూరి అమర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. అనంతరం క్రీడలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సివి రామన్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేందర్ రావు ట్రస్మ నాయకులు మైదం రామకృష్ణ, ఊట్ల సత్యనారాయణ, అంబాల రాజ్ కుమార్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు మమత, కరిష్మా, రేడియంట్ హై స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ స్థలంలో మాతా శిశు ఆసుపత్రి

## - కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యే

**మంచిర్యాల టౌన్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**


మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహం స్థలంలో మాతా శిశు



ఆసుపత్రి నిర్మాణం చేపడతామని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించాడు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాయ్ రా మాట్లాడుతూ స్థానిక ఐబి చౌరస్తాలో అనాలోచితంగా నిర్మాణం చేపడుతున్న మార్కెట్ కాంప్లెక్స్ ను నిలిపివేసి అందరికీ అవసరమయ్యే ఆస్పత్రి నిర్మిస్తామని వెల్లడించారు. పట్టణంలో పలువాట్లల్లో స్మశాన వాటికలు నిర్మాణాన్ని చేపడతామనీ, పట్టణంలో డంప్ యార్డ్ సమస్య నిర్మూలిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సర్పంచుపై కేసు నమోదు

**బెజ్జూర్ ,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**



బెజ్జూర్ మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పోర్తెటి రవిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సిద్దాపూర్ చౌకధరల దుకాణాన్ని తనిఖీ చేసేందుకు వెళ్లగా సర్పంచ్ రవి ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తున్నందున బినామీ రేషన్ డీలర్‌గా ఉన్న అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 5 క్వింటాళ్ల బియ్యం సైతం అక్రమంగా అమ్ముకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుం బెజ్జూర్ డీలర్‌గా వున్న పురుషోత్తంకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

# బాధితుని పరామర్శించిన,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రాజురా గ్రామానికి చెందిన రాథోడ్ దయరామ్,అనే వ్యక్తి ఇటీవల కరెంట్ షాట్ తగిలి



గాయాలైన సంఘటన చోటుచేసుకుంది, విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదిత్య సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న దాయరాం ను పరామర్శించారు. ఆరోగ్యం పట్ల అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యునితో అరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగైన వైద్యం అందించాలని,వైద్యులను కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## జాతీయ హిందీ సెమినార్ కార్యక్రమంలో

# పాల్గొన్న ఆచార్య పాఠశాల విద్యార్థులు

**భైంసా,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఒకరోజు జాతీయ హిందీ సెమినార్ కార్యక్రమానికి భైంసా మండలం మహగాం గ్రామంలోని ఆచార్య పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ను విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆచార్య పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ జాతీయ భాష హిందీ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జాతీయ హిందీ సెమినార్ కార్యక్రమానికి విద్యార్థులు,ఉపాధ్యాయులు హాజరైనట్లు తెలిపారు.

సూర్య
శుక్రవారం, 12 జనవరి 2024

# కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. అన్నారు. గురువారం భీంపూర్ మండలం గుబిడిపల్లి, జల్ కోరి గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా గుబిడిపల్లి గ్రామంలో పర్యటించి త్రాగునీరు, సీసీ రోడ్లు, ఇతర సమస్యలను కలెక్టర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలందరూ మిషన్ భగీరథ నీటిని త్రాగాలని, గ్రామంలో ప్రతి రోజు భగీరథ నీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎస్ఈ ని ఆదేశించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన బాధితులను పరామర్శించారు. త్వరలోనే గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి రక్త నమూనాలు సేకరించడం జరుగుతుందని, బాధితులకు అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తామని తెలిపారు. అనంతరం జల్ కోరి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ, పివిటిజి కుటుంబాలకు పీఎం-జన్ మన్ కార్యక్రమంలో భాగంగా పక్క గృహాలు, జాబ్ కార్డు, గ్యాస్, విద్యుత్, రోడ్ల మంజూరు వంటివి అందించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామానికి రహదారి మంజూరుకు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ను పరిశీలించి చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలను పరిశీలించి ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా రావాలని ఉపాధ్యాయునికి సూచించారు.ఈ పర్యటనలో మిషన్ భగీరథ ఎస్ఈ సురేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ అనిల్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్చైర్మన్లపై నెగ్గిన అవిశ్వాసం

## ప్రిసైడింగ్ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు

**మంచిర్యాల,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్చర్మన్లపై అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్లపై అవిశ్వాస తీర్మానం ఉంచిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి నిర్వహించిన సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్లో 36 మంది కౌన్సిల్ ఉండగా 27 మంది సభ్యులు హాజరు అయ్యారని తెలిపారు. చైర్మన్, వైస్చైర్మన్లపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానంపై సమ్మతి తెలుపుమని కోరగా 27 మంది సభ్యులు సమ్మతి తెలుపడం జరిగిందని, అవిశ్వాసం నెగ్గుటకు కావలసి మొత్తం సభ్యులలో 2/3 (24 మంది) సభ్యులు కావలసి ఉండగా 27 మంది సభ్యులు ఓటింగ్ బలపర్చడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యవర్గం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అడవి బిడ్డల అభివృద్ధి కోసం జీవితాన్ని ధారపోసిన హైమన్ డార్ఫ్ దంపతులు

- జిల్లాలో సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి 11 జనవరి సూర్య మేజర్ న్యూస్**

అడవి బిడ్డల జీవన స్థితిగతులను మార్చి వారి అభివృద్ధి కోసం జీవితాన్ని ధారపోసి ఆదివాసుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన మహా మనిషి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం హైమన్ డార్ఫ్ 37వ వర్ధంతి సందర్భంగా డార్ఫ్ దంపతుల విగ్రహాలకు ఘన నివాళులు అర్పించి జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో 18 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమన్ డార్ఫ్ బెట్టి (ఎలిజిబెత్ మ్యూజియం) ను జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఉట్నూరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేష్ కుమార్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఆదివాసుల ఆత్మబంధువు హైమన్ డార్ఫ్ దంపతులు అని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన 9 ఆదివాసీ తగలకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని కృషి చేశారని తెలిపారు. ఆదివాసీలకు విద్య లేక వెనకబడిపోయారని, ఆధునిక వ్యవసాయం తెలియక పోడు సాగు చేసి జీవనం సాగిస్తున్నారని, వారి జీవనస్థితిగతులలో మార్పులు తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఆదివాసీల సమస్యలు తెలుసుకొని వారి అభ్యున్నతి కోసం గుడిసెలో నివసిస్తూ గోండి భాషను నేర్చుకున్నారని, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం కొరకు ప్రభుత్వానికి నివేదికలు అందించారని తెలిపారు. హైమన్ డార్ఫ్ రచించిన ది గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్ గ్రంథంలో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తూ వారికి భూమి, అడవి, నీటిపై పూర్తి అధికారం ఉండాలని, ఉన్నత విద్యకై శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందించాలని, ఆదివాసుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని తెలిపారు. ఆదివాసులు కాస్తు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, వారి అభివృద్ధి కోసం హక్కులను చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వారి సంస్కృతి సంప్రదాయాలు విచ్ఛిన్నం కాకుండా భవిష్యత్తు ఉండేలా ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని తెలిపారు. హైమన్ డార్ఫ్ సూచనలకు భారత రాజ్యాంగంలో ఆదివాసీ ప్రాంత ప్రత్యేకతకు ప్రాధాన్యత ఇస్తూ రక్షణ చట్టాలు రచించారని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ఆనాడు హైమన్ డార్ఫ్ చేసిన కృషి ఫలితంగా నేటికీ ఆదివాసీలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. డార్ఫ్ స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తానని చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నాలుగు జిల్లాల కలెక్టర్లు అభివృద్ధి పనుల కోసం నివేదికలు సిద్ధం చేయాలని కోరారు. జిల్లాలోని చారిత్రాత్మక మైన జోడేఘాట్, మార్లవాయి గ్రామాలను ప్రత్యేక గుర్తింపు కల్పించాలి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# హిమాలయ పర్వత శిఖరాన్ని అధిరోహించిన ముధోల్ నియోజకవర్గ విద్యార్థులు

**భైంసా,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజక వర్గానికి చెందిన ఏర్రం సురేష్(బోరిగాం),లింగురమోల్లు సంతోష్(భైంసా),ఉమ్మెడ వినోద్(భోసి),దీపిక (మహాలింగి)విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సాహస క్రీడ పోటీలకు ఎన్నికయ్యారు.ఇందులో భాగంగా సముద్ర మట్టానికి 2875 మీటర్ల ఎత్తులో ఉన్న హిమాలయా పర్వతాన్ని అధిరోహించారు.ఈ సందర్భంగా హిమాలయ పర్వతాన్ని అధిరోహించిన నలుగురు విద్యార్థులను తెలంగాణా విశ్వవిద్యాలయ అధికారులు,ప్రముఖుల, ముధోల్ నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## వశిష్ట హైస్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు




**సోన్, జనవరి 11 సూర్య మేజర్ న్యూస్:** వశిష్ట హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణను పూర్తిగా ముగ్గులతో అలంకరించారు. ఈ సందర్భంగా వశిష్ట విద్యా సంస్థల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు .ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ దేవిదాస్ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవి సంపదను కాపాడటం అందరి బాధ్యత



**పెంబి, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:** అడవి సంపదను కాపాడటం అందరి బాధ్యత అని పెంబి రేంజ్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రతాప్ నాయక్ అన్నారు. గురువారం పెంబి మండలంలోని లోత్తర్య తండా, గుమ్మెనా ఎంగ్లాపూర్ గ్రామాలలో అటవీ, వన్య ప్రాణుల సంరక్షణ మరియు అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ పై ఆయా గ్రామస్తులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వన్య ప్రాణులను వేటడటం, అడవిలో నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమణి అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,అడవి సంపద ను కాపాడటం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సెక్షన్ ఆఫీసర్ కింగ్ ఫిషర్, లచ్చన్న, బెట్ అధికారులు సంతోష్, ఉదయ్ కుమార్, శివ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పదోతరగతి కీలకం



**నిర్మల్ జనవరి 11, సూర్య మేజర్ న్యూస్** విద్యార్థుల భవిష్యత్తుకు పదోతరగతి కీలకమని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఈద్గాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తో ఉన్నత స్థానాలు సాధించాలంటే పదోతరగతి కీలకమని తెలిపారు. ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. సంక్రాంతి సెలవుల్లో అభ్యాస దీపికలను సాధన చేయాలన్నారు.

## పెంబిలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు



**పెంబి, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:** సంక్రాతి పండగ సందర్భంగా పెంబి మండల కేంద్రంలో దివంగత క్రీడాకారుడు పెండల సురేష్ స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ క్రికెట్ పోటీలకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై క్రీడాకారులను ఉత్సాహ పరిచి పోటీలను ఘనంగా ప్రారంభించారు.గెలుపొందిన జట్లకు ట్రోఫీలతో పాటు మొదటి బహుమతిగా 20,000 రెండవ బహుమతిగా 10,000 అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూర్ణ చందర్ గౌడ్,ఎస్సై రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, మాజీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి,జేబీఎం జిల్లా అధ్యక్షులు తులాల శంకర్, మందపెల్లి సర్పంచ్ సుధాకర్, నాయకులు భూక్యా గోవింద్,పుప్పాల మల్లేష్, పెండల నరేష్, మతిన్, సురేష్, నరేష్, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం..గడ్డం వంశీ

**మందమర్రి టౌన్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్.** పట్టణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన ముందుండి వారిని కాపాడుకుంటామని గడ్డం వంశీ తెలిపారు. గురువారం మందమర్రి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు యువ నాయకులు గడ్డం వంశీ పాల్గొని మాట్లాడుతూ మందమర్రి కాంగ్రెస్ నాయకులకు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మందమర్రి పట్టణంలో ప్రతి వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్నా అట్టి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండ భాస్కర్, గుడ్ల రమేష్, గంధి రామచందర్, భానోతు మలయ్య, పుల్లూరి లక్ష్మణ్, ఎండి జమీల్, బూడిద శంకర్, పైడిమల్ల నర్సింగు, ఎండి సుకూర్, యువజన కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్, సట్ల సంతోష్, సునీల్ కుమార్, మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, జావిద్, ఖాన్, మహిళా నాయకురాల్లు రాధా, స్వరూప, స్రవంతి, ఎండి పాషా, బుర్ర ఆంజనేయులు, నరసింహ, ఆకుదారి శ్రీనివాస్, అన్వేష్, విజయ్, సంజు తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో తన అభ్యర్థిత్వాన్ని బలపర్చండి.రామిళ్ల రాధిక



**మందమర్రి టౌన్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్.** రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో తన అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని చెన్నూరు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ దీపదాస్ మున్షినీ కోరిన తెలంగాణ ప్రదేశ్ ఎన్నికల సంయుక్త కన్వీనర్, చెన్నూరు నియోజకవర్గం సీనియర్ మహిళా నాయకురాలు రామిళ్ల రాధిక. చెన్నూరు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ దీపదాస్ మున్షి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా సామాజిక కోణంతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామనీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానపు నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకోని రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో తన అభ్యర్థిత్వాన్ని బలపర్చాల్సిందిగా సీనియర్ మహిళా నాయకురాలు రామిళ్ల రాధిక కోరారు.

## చైన్ మెన్ ఉద్యోగాలకు పరీక్షలు



**మందమర్రి టౌన్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్.** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఇంటర్నల్ సర్వే మజ్దూర్ల నుంచి అసిస్టెంట్ చైన్ మెన్ ఉద్యోగాలకు, హెడ్ చైన్ మెన్ పదోన్నతులకు గురువారం పరీక్షలు నిర్వహించారు. అసిస్టెంట్ చైన్ మెన్ మొత్తంగా పదమూడు పోస్టులకు గాను 22 మంది దరఖాస్తు చేసుకోగా 21 మంది హాజరయ్యారని, చైన్ మెన్ నుండి హెడ్ చైన్ మెన్ పదోన్నతి ఉద్యోగాలకు మొత్తంగా ఐదు పోస్టులు ఉండగా ఇద్దరు దరఖాస్తు చేసుకోనీ ఇద్దరు పరీక్షకు హాజరయ్యారని సింగరేణి అధికారులు వెల్లడించారు. ఈ పరీక్షలను ఎస్ఓ టు జిఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి, మందమర్రి ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ సమక్షంలో నిర్వహించారు.

## సిఐటియు కృషి ఫలితంగా

**.....సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు ప్రక్రియ ప్రారంభం**

**- సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఇఎస్ఐ బృందం**

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు**

రామకృష్ణాపూర్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు చేసిన కృషి ఫలితంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించే కృషి ప్రారంభమైందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం అధికారి టి. ప్రశాంత్, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ జి. సాయిల బృందం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికుల వివరాలను సేకరించారు. సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ పర్సనల్ డి. వరప్రసాద్, ఇతర పర్సనల్ అధికారులతో చర్చించారు. కొత్తగూడెం పర్యటనకు వచ్చిన ఈఎస్ఐ బృందాన్ని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ప్రతినిధి బృందం కలిసి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషిని ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలియజేసింది. సాధ్యమైనంత తొందరగా విచారణను పూర్తి చేసి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ మంజూరు చేసి ఈఎస్ఐ వైద్య సదుపాయాన్ని అందించాలని ఆయనకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతినిధి బృందంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి డి. వీరన్న, బ్రాంచ్ అధ్యక్షులు జి. శ్యామ్‌కుమార్, తాజుద్దీన్, శ్రీను, పవన్ తదితరులు ఉన్నారు.

**సిఐటియు చేసిన కృషి ఫలితమే**

2022 సెప్టెంబర్‌లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో చేసిన ఒప్పందంలో ఈఎస్ఐ సదుపాయాన్ని కల్పించేందుకు అంగీకరించింది. దీనివల్ల కోసం సింగరేణి డైరెక్టర్ (పా)ను అనేకసార్లు కలిసి ఒత్తిడి తేవడం జరిగింది. ఫలితంగా సింగరేణి యాజమాన్యం 2022 నవంబర్ 26న ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్‌కి లేఖను రాసింది. ఈఎస్ఐ రీజినల్ అధికారులు సింగరేణిలో ఈఎస్ఐ అమలుకు అనుమతి కోరుతూ ఢిల్లీకి లేఖ రాశారు. 2023 జూన్ 13న సింగరేణి ఎన్నికల నిమిత్తం సెంట్రల్ లేబర్ అధికారులు నిర్వహించిన మీటింగ్ వద్ద ధర్నా నిర్వహించిన సందర్భంగా డైరెక్టర్ ప్రస్తుత సి & ఎండి ఎన్. బలరాం నాయక్ జోక్యం చేసుకుని స్వయంగా ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడటం జరిగింది. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఒక పక్క సింగరేణి అధికారులను, డైరెక్టర్‌ను కలుస్తూ వినపత్రాలు ఇస్తూనే, మరోపక్క ఈఎస్ఐ అధికారులను కలిసి ఒత్తిడి చేసింది. నాలుగు సార్లు హైదరాబాదులోని ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులను కలిసి వారితో చర్చించి వారిపై ఒత్తిడి తెచ్చింది. ఢిల్లీలో ఫైల్ పెండింగ్‌లో వుందని తెలియడంతో ఈఎస్ఐ అధికారులతో కూడా సిఐటియు మాట్లాడిరది. సిఐటియు జాతీయ కార్యదర్శి, ఈఎస్ఐ బోర్డు మెంబర్ ప్రశాంత్ నంది చౌదరి ఈఎస్ఐ అధికారులకు లేఖ రాసి వారితో చర్చించారు. డిసెంబర్‌లోను వారితో మాట్లాడారు. ఫలితంగా ఈఎస్ఐ ఢిల్లీ కార్యాలయం నుండి అనుమతి లభించింది. అనుమతి వచ్చిన వెంటనే హైదరాబాదులోని రీజినల్ డైరెక్టర్ కార్యాలయం నుండి ఈ పని కోసం అధికారిని కేటాయించి పని ప్రారంభించారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కల్పించడానికి అంగీకరించి దాని అమలు కోసం వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధను పెట్టి కృషిచేసిన నాటి డైరెక్టర్ (పా) నేటి సి%డ%ఎండి బలరాం నాయక్ కి దీని కోసం కృషి చేసిన జనరల్ మేనేజర్ పర్సనల్,ఇతర పర్సనల్ అధికారులందరికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఈఎస్ఐ అమలు చేసేందుకు కృషి చేసిన ఈఎస్ఐ బోర్డు మెంబర్ సిఐటియు జాతీయ ప్రధాన జాతీయ కార్యదర్శి ప్రశాంత్ నంది చౌదరి ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం హైదరాబాద్ అధికారులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముధోల్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి స్థల పరిశీలన

**ముధోల్, జనవరి11,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ అంగడి బజార్‌లో శాశ్వత ప్రాతిపదికన రైతుబజార్ మార్కెట్ షెడ్ నిర్మించి రైతులు కూరగాయలు విక్రయించడానికి, చేపలు ఇతర మాంసం విక్రయాలు, స్త్రీ పురుషులకు మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయం, నీటి సదుపాయం, లైటింగ్ ఇతరత్రా ఏర్పాట్లు చేయుటకు నాబార్డ్ అండ్ సీఆర్డీ రిలయన్స్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సహకారంతో సంయుక్తముగా రూ.16 లక్షల అంచనా వ్యయంతో కూరగాయల మార్కెట్ నిర్మించుటకు గాను స్థల పరిశీలన చేసారు. ఇందులో జిల్లా అభివృద్ధి అధికారి వీరభద్రయ్య, సీఆర్డీ నిర్మల్ డైరెక్టర్ రాజు, ఈఓ పోతన్న, సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ భూమేష్ దేవోజి, వార్డు సభ్యులు సంగోళ్ల నవనీత పోతన్న, గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు చాతరాజు దుర్గాప్రసాద్, నాయకులూ జమీల్, అజీజ్, లవన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రబింద్రాలో రంగోళి పోటీలు,వ్యాకరణ ప్రజ్ఞ పరీక్ష

**ముధోల్, జనవరి,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రంలోని రభింద్రా ఉన్నత పాఠశాలలో రంగుల పోటిని చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖకవులు జాదవ్ పుండలీక్ నిర్వహించారు. అదే విధంగా పదవతరగతి విద్యార్థులకు వ్యాకరణ ప్రజ్ఞా పరీక్ష నిర్వహించారు, విజయం సాధించిన విద్యార్థులందరికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డా.రామకృష్ణ , వారి బృందం హాజరయ్యి విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగే విధంగా ప్రేరణను కల్పించారు. అనంతరం ముందస్తుగా స్వామి వివేకానంద జన్మదినాన్ని జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ, సంక్రాంతి సెలవులు ఉండడంతో ముందుగా స్వామి వివేకానంద జన్మదినం జరుపుకున్నామని, విద్యార్థులకు ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు మంచి సందేశాన్ని అందించారని స్వామి వివేకానంద జీవితం అందరికి ఆదర్శప్రాయమని, అందరు అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని, దేశ ఔన్నత్యాన్ని ఉన్నత శిఖరాలపై నిలపాడని అన్నారు. అతిథులను సత్కరించారు. అంతకముందు రబింద్రా ప్లే స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో హాజరై సంబరాల్లో పాల్గొన్నారు. పాఠశాల మేనేజ్ మెంట్, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ముధోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**ముధోల్,జనవరి11,సూర్య మేజర్ న్యూస్**





నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు ముధోల్ లోని రబింద్రా హైస్కూల్ లో జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముధోల్ నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సరయు జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని 49వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తుందని, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్మల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లక్ష్మణచందా లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 కబడ్డీ ఎంపికలో వికాస్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తూ ఎంపిక కావాలని కోరారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఎంపీపీ అయేషాఅఫ్రోజ్ ఖాన్, ఎంపీటీసీలు సరళ శ్రీనివాస్ గౌడ్, పాఠశాల చైర్మన్, పి.డి.మచ్చగిరి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు. రాష్ట్ర పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# వాసవి విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కుంటాల,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**



కుంటాల మండలంలోని వాసవి ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు వివిధ రంగులతో అందమైన రంగవల్లికలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల యొక్క హరిదాసు వేషాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల ఆవరణలో భోగి మంటలను కాల్చి విద్యార్థులు ఒకరినొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయిలు,వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పాఠశాల డైరెక్టర్ జానకిరామ్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఆకట్టుకున్న చిన్నారుల ముగ్గుల పోటీలు

**భైంసా,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సంస్కార్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి పండగను పురస్కరించుకొని పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు వివిధ రంగులతో వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ పాఠశాల విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**భైంసా,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని చైతన్య ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు వివిధ రంగులతో అందమైన రంగవల్లికలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పాలు పొంగించి పండగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవి విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు భైంసాలో ఎంపీపీ,వైస్ ఎంపీపీల ఎన్నిక

**భైంసా,జనవరి 11,సూర్య బిజెపి న్యూస్**

భైంసా మండల పరిషత్ అధ్యక్ష,ఉపాధ్యక్ష స్థానాలకు నేడు ఎన్నిక జరుగనుంది.అసెంబ్లీ ఎన్నికల పలితాల అనంతరం నియోజకవర్గ పరిధిలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో ఇది వరకు భైంసా ఎంపీపీగా ఉన్న జాదవ్ కల్పన గణేష్ ,వైస్ ఎంపీపీగా ఉన్న గాజుల గంగాధర్ లు తమ తమ పదవులకు రాజీనామ చేశారు.దీంతో ఎన్నికల కమీషన్, జిల్లా కలెక్టర్ ఖాళీగా ఉన్న భైంసా ఎంపీపీ, వైస్ ఎంపీపీ స్థానాలకు రేపు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు.సంబంధిత ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకుగాను మైన్స్ ఏడీక్రాంతి కుమార్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించారు.భైంసా ఎంపీడీవో గోపాలకృష్ణా రెడ్డి గురువారం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. నేడు ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా భైంసా మండల పరిషత్‌లో 11 ఎంపీటీసీ స్థానాలున్నాయి. ఇది వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధీనంలోనున్న ఎంపిపి, వైస్ ఎంపీపీ స్థానాలు మారిన రాజకీయ పరిణామాలతో బీజేపీ పార్టీ వశమయ్యే పరి స్థితులు నెలకొన్నాయి.అర్థ దశాబ్దానికి పైగా కాలం నుంచి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ప్రధాన అనుచరుడిగానున్న మిర్జాపూర్ ఎంపీటీసీ సభ్యుడు ఎండీ అబ్దుల్ రజాక్ ఎంపీపీగా, ఇటీవలనే బీజేపీ మద్దతుదారుడిగా మారిన కామోల్ ఎంపీటీసీ సభ్యుడు అంగొల్ల నర్సారెడ్డి వైస్ ఎంపీపీగా ఏకగ్రీవం ఎన్నిక కానున్నట్లుగా సమాచారం.ఇందుకు సంబందించి ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్, పార్టీ భైంసా మండల ప్రధాన ప్రతినిధులు సోలంకే బీంరావ్, బోస్లే పండిత్ రావు పాటిల్, ఇలేగాం గ్రామానికి చెందిన మధుకర్‌లు రంగం సిద్ధం చేసి కసరత్తులు పూర్తి చేసినట్లుగా తెలిసింది.

# సిఎండిని కలసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు

**నస్పూర్, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:** హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మెన్ , మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను గురువారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండంరాజ్ రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు కంచ బీరయ్య మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అపరిమిత అన్ని రకాల ఉచిత వైద్య సౌకర్యం, సింగరేణి ఆస్పత్రుల్లో సీపీఆర్ ఎస్ మెడికల్ కార్డులో నిమ్స్ టారిఫ్ లో40శాతం కోత విధించారదని వినతి సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. నర్సింగ్ రావు, జి.కనకయ్య, ఎస్.ఎస్.ఎస్.వి.ప్రసాద్, పూర్ణ ప్రకాష్, జయంత్ కుమార్ పాల్గొన్నారు.